నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 8 జూన్ 2024 | పేజీలు 10

## శ్రీవారి అభిషేక సేవలో సీఈఓ ముఖేష్ కుమార్ మీనా

**ఏపీలో ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతం**

**- ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా**



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఏపీలో ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను ప్రొఫెషనల్ పద్ధతిలో నిర్వహించామన్నారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం బాధ్యతలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తవడంతో తిరుమల శ్రీవారికి ధన్యవాదాలు చెప్పినట్లు తెలియజేశారు.

## చంద్రబాబు మాట నెగ్గింది
# నెలవల విజయశ్రీ కల పండింది

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే అయింది**

**ఆమె విజయం వెనుక తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం, అన్న నెలవల రాజేష్**

**ఆ ఇద్దరే ఆమె విజయానికి వెన్నెముక**

**నాడు డాక్టర్... నేడు ఎమ్మెల్యేగా ప్రజాసేవకే నెలవల విజయశ్రీ జీవితం అంకితం**





**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు మాటనెగ్గింది. సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ కల పండింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో నెలవల విజయశ్రీ ఎమ్మెల్యే అయింది. అయితే ఆమె విజయం వెనుక మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ బోర్డు మెంబర్, తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం, ఆమె అన్న నెలవల రాజేష్‌లు కీలకపాత్రవహించి వెన్నెముకగా నిలిచారు. నాడు డాక్టర్‌గా నేడు ఎమ్మెల్యేగా విజయ్‌శ్రీ ఆమె జీవితాంతం ప్రజాసేవకే అంకితం కానున్నారు. ఓ సామాన్య మారుమూల ప్రాంతంలోని భీమవరం గ్రామంలో పుట్టిన ఎమ్మెల్యే విజయశ్రీ తిరుపతి నారాయణద్రి ఆసుపత్రిలో డాక్టర్ వృత్తి ద్వారా పదిమంది పేదలకు రోగులకు సేవలు చేస్తూ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటుంది. ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆమెకు ఒక అవకాశం వచ్చింది. తన తండ్రి, అన్న అండదండలతో సహాయ సహకారాలతో ముందుకు వెళుతూ డాక్టర్‌గా ప్రజలకు సేవచేస్తూ మరో విధంగా తన నియోజకవర్గ ప్రజలకు ఏదో ఒకటి చేయాలని ఆమెలో సంకల్పం ఏర్పడింది. వాస్తవంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు మహిళలు ఆ నియోజకవర్గంలో గెలిచిన పాపాన పోలేదు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఓ ఛాలెంజ్గా తీసుకున్నాడు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో మహిళ ఎమ్మెల్యేగా ఎందుకు గెలవదు చూస్తానని ఛాలెంజ్ చేసి తన ఛాలెంజ్‌ను నిలుపుకొన్నాడు. దీంతో



ఆమె నేడు సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలుపొందింది. ఎమ్మెల్యే విజయశ్రీ డాక్టర్‌గా ఎమ్మెల్యేగా ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేయనున్నారు.

## వైకాపా కొంపముంచిన (నాయకులు)
# మాఫియా!





**డివిజన్‌ను శాసించి దోపిడీ!... ఇతరులదే పెత్తనం**

**జేట్యాక్స్‌తో విలవిల... అన్నింటా ప్రభావం!**

**ఇసుక... సిలికా... గ్రావెల్.... క్వార్జ్ పల్స్‌పర్.... లిక్కర్ ఒక్కటేమిటి అన్నింటా మాఫియాగా మారిన నాయకులు అందరిపై కర్ర పెత్తనంతో భయాందోళనలకు గురి చేసి పకృతి వనరుల దోపిడీతో మొదలెట్టి ఏదీ వదలరు అన్న విధంగా ప్రజల్లో నెలకొన్న ఆందోళనలతో వైసీపీకి అసలుకే ఎసరు వచ్చిందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా మట్టి కరవడంలో మాఫియా ప్రభావమే ఎక్కువని పేర్కొంటున్నారు.**

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు డివిజన్ పరిధిలోని ప్రకృతి వనరుల దోపిడీకి వైకాపా అధిష్టానమే మొదట ప్రాంభించిందని చెప్పవచ్చు. డివిజన్ పరిధిలోని సముద్రతీర మండలాల్లో విస్తారంగా ఉన్న సిలికా ఖనిజ వ్యాపారంతో ప్రారంభించారని చెప్పవచ్చు. అప్పటి వరకు స్థానికులు సిలికా వ్యాపారం చేస్తూ ప్రభుత్వానికి పన్నులు, స్థానికంగా యువతకు ఉపాధి కల్పిస్తూ వచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే మండల పరిధిలోని తీగపాళెం వద్ద ఎపిఎండిసి ఆద్వర్యంలో రెండు సిలికా గనులకు వేలం నిర్వహించారు. ఈ వేలంలో ఎవ్వరికీ అవకాశం ఇవ్వకుండా అధికారుల కనుసన్నల్లో అధికార పార్టీ ప్రాపకం ఉన్న చెన్నైకు చెందిన మాజీ టీటీడీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డికి చెందిన వామన ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థ కైవసం చేసుకుంది. అది మొదలు డివిజన్ పరిధిలో ఉన్న సిలికా గనులు ఒక్కొక్కటిగా వీరిపరం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నయానో భయానో గనుల యజమానుల నుంచి స్వాధీనం చేసుకున్న వామన ఏకఛత్రాధిపత్యంగా వ్యవహరించింది. గనుల యజమానులకు నామమాత్రంగా "జెట్యాక్స్" చెల్లిస్తూ ఇష్టారాజ్యంగా విక్రయాలు సాగించారు. వామన చెప్పిందే వేదం అన్నట్లు గనుల యజమానులు, స్థానిక గ్రామాల ప్రజలపై వారి దౌర్జన్యాలతో ప్రజలు భయకంపితలైనారని చెప్పవచ్చు. తీర ప్రాంతంలోని పలు గ్రామాల ప్రజలు ఆందోళనకు దిగితే కేసులు నమోదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. అది నాయకుడు జగన్‌మోహన్ రెడ్డికి వామన సంస్థకు మధ్య ఏర్పడిన స్పర్ధలతో సిలికా వ్యాపార సామ్రాజ్యానికి గూడూరుకు చెందిన పొణక శివకుమార్‌రెడ్డి అజమాయిషీలోకి వచ్చాయి. అయితే ఇక్కడా కొద్ది రోజుల అనంతరం మారిన పరిస్థితుల కొద్ది రోజులకే సీఈసీ సభ్యులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి పెత్తనంలోకి చేతులు మారింది. ఇంత జరుగుతున్నా గనులు యజమానులు ఏమి చేయలేక ఎవరికి చెప్పుకున్నా న్యాయం జరగదన్న అభిప్రాయంతో ప్రేక్షకపాత్ర వహించారని చెప్పవచ్చు. తీర ప్రాంత గ్రామాల్లో సిలికా భూములను పేదల నుంచి లాక్కొని అక్రమంగా సాగించిన

మిగతా 2లో

## కోపతాపాలకు పోయి.. హింసా ప్రవృత్తికి పాల్పడవద్దు

**- ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతర పరిణామాలలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వర్గాల మధ్య విభేదాలు, హింసాత్మక ఘటనలు జరిగాయి**

**వాటిని చూసి ప్రజలందరూ సహనాన్ని కోల్పోవద్దు**

**ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఉండాలని తిరుపతి జిల్లా పోలీసుల ఆకాంక్ష**

**తిరుపతి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి జిల్లా ప్రజలందరికీ విజ్ఞప్తి**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** కోపతాపాలకు పోయి హింసా ప్రవృత్తికి పాల్పడవద్దు జిల్లా ప్రజలకు ఎస్పి హరవర్ధన్ రాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అందరూ సంయమనంపాటించండి. అనవసరంగా ఆవేశాలు, బావోద్వేగాలతో హింస చెలరేగే విధంగా ప్రవర్తించకండి. గతంలో తమను ఎవరో అణచి వేసారనే భావనతో, ఇప్పుడు ప్రతీకార చర్యలకు పాల్పడవద్దు. ఎక్కడివారినో, వేరే ప్రాంతం వారినో చూసి మన ప్రాంతంలో లేని కొత్త అనాగరిక చర్యలను, కొత్త పోకడలను తెచ్చి అనవసరంగా వర్గాలను మధ్య రెచ్చకొట్టేవిధంగా చేయకండి. శాంతియుత వాతావరణానికి భంగం కలగనీయొద్దు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయి. చట్టపరిధిలో ఉన్న పరిష్కార

మిగతా 2లో

# వైకాపా కొంప ముంచిన (నాయకులు) మాఫియా!

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారం రాష్ట్ర ప్రజలనే ఆందోళనకు గురి చేసింది. మరోవైపు గూడూరు డివిజన్‌లోని పెన్నా, స్వర్ణముఖి నదులను గుల్ల చేసి దోచుకున్నారు. జెపి వెంచర్స్ పేరుతో రాష్ట్ర స్థాయిలో అప్పగించినా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అక్రమంగా సాగించిన దందా నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఆందోళనకు గురి చేసింది. నదుల వెంబడి గ్రామాల్లో భూగర్భ జలవనరులు అడుగింటి పోతున్నాయని ఆందోళనకు దిగినా ప్రభుత్వం మాఫియా పక్షమే అన్నట్లు వ్యవహరించింది. ముఖ్యంగా అధికార పార్టీలోని మంత్రులు పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పోలుబోయిన అనిల్‌కుమార్, రాజ్యసభ సభ్యులు విజయ్ సాయిరెడ్డి అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో తలమునకలై ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని చెప్పవచ్చు. స్థానిక నాయకులు కొందరు వారి అడుగులకు మడుగులొత్తుతూ దోచుకోవడంలో తమ వంతు పాత్ర పోషించారు. అదేవిధంగా గత సంవవత్సరం మొత్తం క్వార్ట్జ్ గనుల తవ్వకాల్లో మంత్రులు, ఆ పార్టీ నాయకులు ఏవిధంగా వ్యవహరించారో రాష్టంతోపాటు దేశం అవాక్కైందని చెప్పవచ్చు. మైనింగ్ అనుమతులు లేకుండానే గ్రామాల్లోని ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు రాత్రికి రాత్రి అక్రమ తవ్వాకాలు చేస్తున్నా అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో అందిన వరకు పుచ్చుకుని ప్రేక్షక పాత్ర వహించారు. దీంతో అతికొద్ది రోజులలోనే అధికార నాయకులు వారి ప్రాపకం ఉన్న ఛోటా నాయకులు కోట్లకు అధిపతులుగా మారరన్న ప్రచారం ఉంది. గ్రావెల్ తవ్వకాలైతే ఒక గ్రామం ఒక ప్రాంతం అని లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు అక్రమ దందాకు చెరువులు.. గుంటలు.. కొండలు ప్రభుత్వ భూములు మాయమయ్యాయని చెప్పవచ్చు. లిక్కర్ వ్యాపారంలోనూ అధికార పార్టీ నాయకులు సాగించిన దందాతో వందలాది మంది పేదలు నకిలీ మద్యం కారణంగా మృత్యువాత పడ్డారు. ప్రతి చోట అధికార పార్టీ నాయకులు మాఫియా ముఠాలుగా ఏర్పడి ప్రకృతి వనరుల దోపిడీకి పాల్పడడం వైకాప ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత నెలకొందని చెప్పవచ్చు. ప్రతి దానిలో మాఫియా మినహా మరొకరు వ్యాపారం చేయాలంటే వీలులేని పరిస్థితులు నెలకొన్నాయి. అప్పటి వరకు వ్యాపారాలు చేస్తున్న అందరూ వీరి ఆగడాలు తట్టుకోలేక మూతవేసుకుని స్థబ్దుగా ఉండి పోయారంటే ఎంతటి భయా నక పరిస్థితులు ఉన్నాయో అర్ధం అవుతుంది. ప్రజలకు బటన్‌నొక్కుతున్నానంటూ ప్రకృతివనరుల యధేచ్ఛగా దోపిడికి పాల్పడడం వారి పాలిట శాపంగా మారింది. చోటానాయకులు సైతం పోలీసులను అడ్డపెట్టుకుని కర్రపెత్తనం సాగించారు. దీంతో సొంత సామిజిక వర్గానికి చెందిన వారు సైతం బాధితులుగా మారడంతోపాటు కుటుంబాలు బాధించబడ్డాయి. సిలికా, పల్సపర్, క్వార్జ్ గనులు నిర్వహిస్తున్న వారి నుంచి అన్నింటిని స్వాధీనం చేసుకుని బికారులుగా మార్చారు అదేమిని అడిగితే "తాడేపల్లి"లో ఒప్పుకోరంటూ ముక్తాయింపు స్త్రీరీ రావడం విశేషం. ఈ మాఫియా కారణంగానే పేదలతో పాటు మధ్యతరగతి ఆపై తరగుతుల వాళ్లు కూడ పార్టీకి దూరమయ్యారని చెప్పవచ్చు. అయితే ఇంతా జరగుతున్న అధిష్టానం కళ్లుమూసుకుని తనకువస్తుందిలే ప్రజలు ఇవ్వన్నీ పట్టించుకోరు అనుకుని చూసీ చూడనట్లు వ్యవహరించడం కూడ పెద్దదెబ్బగా చెప్పవచ్చు. కొసమెరుపు ఏమింటే ఇన్ని రోజులు తమకు సంబంధంలేని గనలును అధికారం అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడిన అధికార పారట్‌ఈ నాయకులు రాష్ట్రంలో అధికారం మారిందే తడువుగా తమ వద్ద ఉంచుకున్న గనుల యజమానులకు చెందిన పర్మిట్లు, కాగితాలు అన్ని అప్పగించి తోక ముడవడం విశేషం.

## కోపతాపాలకు పోయి..
# హింసా ప్రవృత్తికి పాల్పడవద్దు

(మొదటిపేజీ తరువాయి)

మార్గాలను అనుసరించాలి. కోపతాపాలకు పోయి హింసా ప్రవృత్తికి పాల్పడవద్దు. చట్ట పరిధిలో అందరూ సమానమే అన్న విషయాన్ని గుర్తుంచుకోండి. రౌడీయిజం, దౌర్జన్యం వంటివి ఎవరు చేసినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రశాంతంగా ఉండే ఈ ప్రాంతంలో తమ మాటల ద్వారా చర్యల ద్వారా అనవసరమైన అలజడి సృష్టించినట్లయితే, అటువంటి వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటిలాగే జిల్లా ప్రజలు అందరూ పోలీస్ వారికి సహకరించాల్సిందిగా కోరారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు పలమనేరు గ్రంథాలయంలో గత 30 రోజుల నుండి 10 వ తరగతి వరకు గల విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నందు స్పోకెన్ ఇంగ్లీష్ చిత్రలేఖనము కథలు చదవడం,కథలు చెప్పటం, జనరల్ నాలెడ్జ్ , విజ్ఞానానికి సంబంధించినటువంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. పలమనేరు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకున్నారు. విరిగి పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లు మరియు షీల్డ్ లు బహుమతిగా ఇవ్వడం జరిగిందని గ్రంథాల అధికారి హేమ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు భోజన ప్యాకెట్లు వితరణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వివిధ ప్రాంతాలలో రోడ్డు ప్రక్కన ఉన్న వృద్ధులకు భోజన ప్యాకెట్లను వితరణగా పలమనేరు పట్టణానికి చెందిన సేవా కార్యకర్త పగడాల మధుమోహన్‌రావు వయోవృద్ధులకు అందించారు. ప్రతి శుక్రవారం పట్టణలోని వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి వయో వృద్ధులను గుర్తించి అలాంటి వారికి భోజనం ప్యాకెట్లు అందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా చేపడతానన్నారు.

## వైసీపీ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం రూరల్ మండలంలోని వైసిపి నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ అధికారాన్ని కోల్పోయినంత మాత్రాన వైసిపి నాయకులు కార్యకర్తలు ఎవరు కూడా ఆ ధైర్య పడకుండా ఉండాలని తెలిపారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే తెలపాలని వారి కోరారు. అదేవిధంగా సమన్వయం పాటించాలని వారు కోరారు. మరలా తిరిగి 2029 అధికారంలోకి రావడంజరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోవైసిపి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.



## తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేయాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేయాల్సిందిగా పూర్వపు తెలుగు అధికార భాష సంఘం అధ్యక్షులు ఉప సభాపతి ప్రస్తుత అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌కు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసీనాదం నాయుడు, పుష్పాలువినతిపత్రం అందించారు. శుక్రవారం అవనిగడ్డలోని వారి స్వగృహంలో వారిని కలిశారు. నూతనవిద్యా విధానం ప్రకారం పాఠశాల స్థాయిలో మాతృభాష మాధ్యమంలో బోధన జరిగేలా చర్యలు తీసుకునేలాకృషి చేయాలని కోరారు.



## పులివర్తి నాని విజయంతో గంగమ్మకు ప్రత్యేక పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి పులివర్తి నాని భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా రామచంద్రపురం మండలం రాయల చెరువు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలసి రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి శుక్రవారం గంగమ్మ తల్లికి 501 టెంకాయలను ఆలయ ప్రాంగణంలో కొట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో వైకాపా అరాచక పాలన సాగనంపి పులివర్తి నాని అన్న పాలన కోసం చంద్రగిరి నియోజకవర్గం ప్రజలు తమ ఓట్లు ద్వారా భారీ మెజారిటీ తో గెలిపించారని నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనాలు తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభంజనం సృష్టించిందని ముందుగా విజయం సాధించిన కుటమి ఎమ్మెల్యే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం రాష్ట్ర ప్రజలందరికీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని రాష్ట్రానికి స్వర్ణ యుగం ప్రారంభమైందని రాష్ట్రంలో ప్రశాంతమైన పరిపాలన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలచెరువు పేట గ్రామస్తులు మధవయ్య, ప్రభాకర్ రాయల్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పురోహితుల సమస్యల పరిష్కరిస్తాం

**బీజేపీ నేత నవీన్ కుమార్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ వేదికలో పనిచేస్తున్న పురోహితుల సమస్యలను పరిష్కరిస్తామని బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి నివాసంలో తిరుమల కళ్యాణ వేదికలో పనిచేసే పురోహితులు ఆయనను కలసి సత్కరించి వారి సమస్యలను తెలియజేశారు. సుదీర్ఘ కాలంగా బ్రాహ్మణు లుగా తిరుమల కళ్యాణ వేదికలో ఎదుర్కొం టున్న కష్టాలను ఎన్డిఏ ప్రభుత్వంలో చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలలో గత 20 సంవత్సరాలుగా పౌరోహిత్యాన్ని వృత్తిగా నమ్ముకొని తరతరాలుగా జీవనం కొనసాగిస్తున్న సుమారు 110 మంది కళ్యాణ వేదిక పురోహితులు చాలీచాలని జీతాలతో ఎదుర్కొంటున్న సమస్యలను నూతన ఎన్డీఏ ప్రభుత్వంలో తిరుపతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పురోహితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి తప్పక చేస్తానన్నారు. తిరుమల కళ్యాణ వేదికలో పనిచేస్తున్న వారిని గత ప్రభుత్వంలోని అధికారులు అధికార పార్టీ నాయకులు బలవంతంగా శ్రీలక్ష్మీ శ్రీనివాస మెన్ పవర్ కార్పొరేషన్ లో విలీనం చేసి సీనియారిటీని పక్కనపెట్టి అన్ని శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను వేధించడం జరిగిందని వారందరికీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు. కళ్యాణ వేదికలో పనిచేస్తున్న అర్చకులు కొన్ని సందర్భాలలో అనారోగ్యం పాలైతే కనీసం టీటీడీ రెఫెరల్ ఆసుపత్రులలో కూడా వైద్యం అందించక పోవడం శోచనీయమన్నారు.

టీటీడీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న వారందరికీ సమాన పనికి సమాన వేతనం ఇచ్చేలా త్వరలో నూతనంగా బాధ్యతలు తీసుకోబోతున్న ఈవోకి నేరుగా కలిసి విన్నవిస్తానన్నారు. కళ్యాణ వేదిక పురోహితులకు హెల్త్ కార్డు, గుర్తింపు కార్డు లడ్డుకార్డు అందేలా చూస్తానని శ్రీలక్ష్మీ శ్రీనివాస మెన్ పవర్ కార్పొరేషన్‌లో చేరకుండా కోర్టుని ఆశ్రయించిన వారికి సీనియార్టీ ప్రకారం జీతాలు పెంచేలా తన వంతు కృషి చేస్తానని నవీన్ హామీ ఇచ్చారు. టిటిడి డిప్యూటేషన్ అధికారులు పురోహితులను ఎన్నోరకాలుగా మనస్తాపానికి గురిచేశారని వారిని భయపెట్టే వారని పురోహితులు ఎవరికీ చెప్పుకోలేక మనోవేదనతో అనారోగ్యం పాలై మెడికల్ కార్డు లేకపోవటతో వలన ఇటీవల వైద్య ఖర్చులు భరించలేక 5, 6గురు సభ్యులు మరణించి వారి కుటుంబాలు వీధిన పడ్డాయని నవీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో టిడిపి నేత, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి, పురోహిత సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా సత్రవాడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, సత్రవాడముని రామయ్య తనయుడు, యూత్ ఐకాన్, సత్రవాడ ప్రవీణ్‌కి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గజమాలతో, దృశ్యాలతో సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సివి నాయుడు తనయులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎస్సీవి దిలీప్ నాయుడు పాల్గొన్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధనుంజయ నాయుడు, ప్రకాష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, సురేష్ నాయుడు, ఢిల్లీ ప్రతాప్, రాజా నాయుడు, సుదర్శన్ నాయుడు, మోహన్ నాయుడు, చందు, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## బోయకొండలో రాహుకాల అభిషేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రెండవ ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ ఆలయంలో సాంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి పేర్కొన్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయంలో రాహుకాల అభిషేకాలు జరిగాయి. రాహుకాల అభిషేకాలు నిర్వహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసమన్నారు. అదేవిధంగా బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని, వారికి సులభంగా అమ్మవారి దర్శనం, మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.



## బొజ్జల సునామి బంపర్ మెజారిటీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బొజ్జల గెలుపుకై బరిలో దిగి వార్ వన్ సైడుగా గెలుపును అందించిన డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి రేణిగుంట. ఏర్పేడు మండలాలలో చాణిక్యుడు వలే తన సైనికులతో జనసేన నాయకులతో విస్తృత ప్రచారం చేసి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుదీర్ రెడ్డికి జిల్లాలో ఏ అభ్యర్థికి రాని అఖండ మెజారిటీ చేకూర్చి ఆయన గెలుపుకు దోహదపడిన అపార చానిక్యుడు డాలర్ దివాకర్ రెడ్డి అని తెలిపారు.



## వకుళమాతకి మొక్కులు చెల్లింపు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడంతో తిరుపతి రూరల్ మండలం పాతకాల్వ టీడీపీ నాయకులు వకుళమాత ఆలయం ఎదుట 105 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం టీడీపీ నాయకులు శివానంద రెడ్డి ఆధ్వర్యంలో 105 కొబ్బరికాయలు కొట్టి, కర్పూరం వెలిగించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శివానంద రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రార్థించామని తెలిపారు. గతంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తీరుతో కన్నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ప్రస్తుతం బాధలు తొలగిపోయాయని సంతోషం వ్యక్తం చేశారు. చంద్రగిరి కూటమి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని భారీ మెజార్టీతో గెలిపించుకున్నామన్నారు. టీడీపీ నాయకులు రోసి రెడ్డి, ప్రభు రెడ్డి, చిరంజీవి,మునేంద్ర బాబు, విజయ్ కుమార్, ముని శేఖర్ రాయల్, చిన్నబ్బ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



## ధర్మరాజుల గుడి పూజారి దయానందంకు శ్రద్ధాంజలి

**- దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీ ద్రౌపతిసమేత ధర్వరాజుల స్వామి ఆలయ ప్రదాన అర్ధకులు దయానంద పూజారి ఆకస్మికగా మరణించారు. పార్థివదేహం వద్ద శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకి మనోధైర్యం కలగాలని తల్లి జ్ఞానప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి కోరుకుంటున్నాను తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో కంట ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కూటమి నేతల విజయోత్సవ సంబరాలు

**ముఖ్యనేతలు పాల్గొని కేక్‌కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీ సాధించడంతో టీడీపీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం కొర్లగుంట జరిగిన సంబరాలకు ఎన్డీఏ కూటమి నేతలు మబ్బు దేవనారాయణ రెడ్డి, జేబీ శ్రీనివాస్, నవీన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కేకులు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రం, రాష్ట్రంలో కూటమిని అధికారంలోకి తీసుకొచ్చిన నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన అంతం చేసేందుకు కార్యకర్తలు నాయకులు తమ ఓటుతో ఎన్డీఏ కూటమికి భారీ విజయాన్ని అందించారని తెలియజేశారు. ఇంతటి విజయం అందించిన కార్యకర్తలకు నాయకులకు అభినందనలు తెలిపారు. తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను భారీ విజయాన్ని అందించి అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. ఈ సందర్భంగా కొరగుంట టిడిపి నాయకులు చొక్కా నారాయణ, ముని కృష్ణ కేశవ గౌతం హేమంత్ ఆధ్వర్యంలో భారీ కేకును ఏర్పాటు చేశారు. కేకులు కట్ చేసి ముఖ్య నేతలు కార్యకర్తలకు పంచిపెట్టారు. తిరుపతి పవిత్రతను ప్రశాంతతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతి నిధులుగా మన అందరిపై ఉన్నదని ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా ఆధ్యాత్మిక నగరం మరింత అభివృద్ధి చెందేలా సమిష్టిగా కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్, వెంకట ముని, బాబు, నాదముని, కుమార్, చంద్ర, మధు, భాస్కర్, లక్ష్మి, రోజా, జాహ్నవి పాల్గొన్నారు.



## సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థుల గెలుపులో మీ పాత్ర అభినందనీయం

**టీడీపీ నాయకులు, కార్యకర్తలు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జిల్లా లోని ఎంఎల్ఏ అభ్యర్థులను, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద రావును అత్యధిక మెజారిటీతో గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిఆర్ రాజన్, కోదండ యాదవ్‌లను శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో చిత్తూరు జిల్లా యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, జీడి నెల్లూరు నియోజకవర్గ బీసీసెల్ నాయకులు వెంకటేష్ యాదవ్, వరదరాజులుయాదవ్, తుకారం రెడ్డి, రవి యాదవ్, దేవరాజు నాయుడు ఇతర టీడీపీ నాయకులు కార్యాలయంలో కలిసి గజమాలను వేసి దుశ్యాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుగుణమ్మకు అభినందనల వెల్లువ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి భారీ విజయానికి కృషిచేసిన తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మనూరు సుగుణమ్మకు అభినందనలు వెల్లువెత్తాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి భారీ విజయం సాధించడంతో శుక్రవారం నగర పరిధిలోని 48, 10, 49, 28, 37, 50 వార్డులకు సంబంధించిన టిడిపి అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు సుగుణమ్మను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ డైరెక్టర్ మునిరామయ్య, మునిశేఖర్ రాయల్ సుగుణమ్మ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ సుగుణమ్మను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్పి శ్రీనివాసులు, నాయకులతో కలిసి స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సుగుణమ్మ మాట్లాడుతూ గత ఐదేళ్ల అరాచక పాలనను ఎన్డీఏ కూటమి నాయకులు ఐక్యతతో తరిమికొట్టారన్నారు. ఓటమి విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తను అభినందించారు. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నగర, వార్డు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సుగుణమ్మకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.







## పెన్షనర్ల ప్రయోజనాలు ప్రభుత్వం పరిష్కరించాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవన కార్యాలయంలో శుక్రవారం పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మనోహర్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి నూతన ప్రభుత్వం సానుభూతితో పరిష్కరించాలని కోరారు. అలాగే పెన్షనర్లు అందరూ తమ వారసులకు సంబంధించి పుట్టిన తేదీలు ఆధార్ పాన్ కార్డులతో సరిచేసుకుని తప్పులు ఉన్నట్లయితే తగు ఆధారాలతో సరిదిద్దుకోవాలని సూచించారు. అలాగేనూతన సభ్యులైన రాజన్న, రవి, వర్మారెడ్డి, కృష్ణమూర్తి, నారాయణ, ధనలక్ష్మి, వారికి స్వాగతం పలికారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పొలిటికల్ పార్టీ నందు సభ్యులు కావాలని కోరారు. వారికి గుర్తింపు కార్డులుపొందని వారు. గురుమూర్తి వద్ద అందజేయాలని కోరినారు. ఎవరైనా కొత్త సభ్యులు చేరవచ్చును అన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజా తీర్పు మేరకుకొత్త ప్రభుత్వం ఏర్పడిందనితమ సంఘ భవనం కోసం అదనపు స్థలం నిర్మాణం కోసం ఎమ్మెల్యే ద్వారా పరిష్కరించు కుందామన్నారు. అనంతరం ఉపాధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూ గుర్తింపు కార్డులుపొందని వారు. వివరాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రత్నారెడ్డి, దవనముని, విజయ్, విజయకుమార్, శేఖర్, జగదీశ్వర్, గోవింద రాజులు నాగభూషణం, పాపయ్య, రాజారెడ్డి, జైపాల్, ధర్మయ్య సూర్యనారాయణ రెడ్డి, పురుషోత్తం, రాజన్న, వేణుగోపాల్, మనోహర్, మురళీధర్, పాండురంగయ్య, కస్తూరి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడచిన ఐదు సంవత్సరాల కాలంలో అనేక అకృత్యాలకు పాల్పడుతూ, సంక్షేమం కన్నా దోపిడీకే అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజల జీవితాలను నరక ప్రాయం చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన అంతమైన శుభ సందర్భంగా అన్న యన్టీఆర్‌కు నందమూరి అభిమాన సంఘం నాయకుడు, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ళు పాలాభిషేకం చేసి శుద్ధి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో వైసిపి అరాచకాలకు ఎదురొడ్డి నిలిచి, స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు గారి వెంట నడిచిన ప్రతీ తెలుగు తల్లి బిడ్డకు కృతజ్ఞతలు తెఇయజేసుకుంటూ ఆర్టీసీ కూడలి యన్టీఆర్ విగ్రహానికి ముసుగు తొలగించి, పవిత్రమైన పాలతో అన్న విగ్రహాన్ని శుద్ధి చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని షేక్ జిలానీ తెలిపారు. అలనాటి శ్రీరామచంద్రుని పాలనను తలపించేలా స్వర్గీయ నందమూరి తారకరామారావు చల్లని దీవెన లతో మన చంద్రన్న ప్రజారంజకంగా పరిపాలన చేయాలని షేక్ జిలానీ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా.యం.ఉమేష్ రావు, నెమళ్ళూరు బుజ్జి, ఉస్మాన్, చాంద్ బాషా, శివ, భాస్కర్, మణి తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్‌కు పాలాభిషేకం చేస్తున్న జిలానీ బాషా

# కూటమి ఏర్పాటుతో రాష్ట్రంలో అభివృద్ధి నాంది

## - 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం
## - బై బై వైసీపీ అంటూ తెలుగు యువత సంబరాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కనివిని ఎరుగుని రీతిలో సార్వత్రికి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించి విజయఢంకా మోగించింది. ఈ మేరకు ఈ నెల 12 తేదీన నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యంత్రిగా అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు తెలిపారు. కూటమి విజయంతో తెలుగు యువత రవి నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఆర్ పల్లి కూడలి వద్ద తెలుగు యువత, టి.ఎన్.ఎస్.ఎఫ్ నేతల బై బై వైసీపీ అంటూ ప్లకార్డుల ప్రదర్శన చేపట్టారు. అనంతరం భారీ కేకులు కట్ చేసి సంబరాలు చేసుకొని రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు ఓటు వేసిన నిరుద్యోగులకు యువతకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రవి నాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో యావత్ యువతను అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టి వారికి ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మనకు భవిష్యత్తు ఉంటుందని భావించిన యువత, విద్యార్థి లోకం ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించారన్నారు. ఈసారి మొదటి ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కూటమి విజయంతో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని, రాష్ట్రంలో అభివృద్ధికి అవసరమైన అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి జిల్లాకు పరిశ్రమలు వచ్చేలా చంద్రబాబు కృషి చేస్తారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన చేసిన నరకాసుని వద జరిగిందని, ఓటుతో రాక్షసుడు తరిమికొట్టారన్నారు. మంచి భవిష్యత్తు యు వతకు ఉంటుందని, మొదటి సంతకం మెగా డీఎస్సీ పై చంద్రబాబు సంతకం చేస్తారని చెప్పారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటారని, గతంలో వెనక్కి వెళ్లిపోయిన పరిశ్రమలను మళ్లీ రాష్ట్రానికి వచ్చేలా చంద్ర బాబు కృషి చేస్తారన్నారు. టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్య క్షులు కొట్టే హేమంత్ రాయల్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులుకు అన్యాయం చేసిందని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యార్థులందరికీ న్యాయం చేస్తుందన్నారు. ప్రతి కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరికి అమ్మఒడి పథకం వచ్చేలా, పెండింగ్‌లో వసతి దీవెన, విద్య దీవెన ఫీజులు విడుదల చేఎస్తామన్నారు. జీవో నెంబర్ 77ను రద్దు చేపించి పీజీ చదివే ప్రతి విద్యార్థులకి రేయేంబర్స్మెంట్ వచ్చేలా, ప్రభుత్వ పాఠశాల్లు లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరిస్తామన్నారు. నిరుద్యోగులు కోసం రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న పోలీస్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి తోటవాసు, శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు కరణం సందీప్, రంజిత్ నాయుడు, రఫీ, గోపి, లోకేష్ రాయల్, జెడి ప్రసాద్, శ్రీరామ్ బాబి, టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జ్ఞానేష్, ప్రశాంత్ సాయి, విష్ణు, శీను పాల్గొన్నారు.



# నారా లోకేష్‌కి అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ మేరకు శుక్రవారం ఉండవల్లిలో ఎమ్మెల్యే నారా లోకేష్‌ను తెలుగు జిల్లా అధికార ప్రతినిధి షేక్ ఖాజా మొహిద్దీన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛని అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపరచాలి : డీఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పునాది నుంచే విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బి శేఖర్ అన్నారు. తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 రోజులు సర్టిఫికెట్ కోర్సు డీఆర్పీల శిక్షణ కార్యక్రమం శుక్రవారం తో ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేందుకు పాఠశాల స్థాయి నుంచి పునాదివేయాలన్నారు. విద్యార్థులు బాషా, గణితంపై పట్టు సాధించాలని, పిల్లలు ఉత్సాహంగా బడికి రావాలంటే బడుల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎస్.శివ శంకరయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధనా పద్ధతులు మూల్యాంకన విధానాలను ఉపాధ్యాయుల అలవర్చుకొని పాఠశాలలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వి మధు మండల విద్యాశాఖ అధికారులు జనార్ధన్ రాజు, భాస్కర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.



# శ్రీవారి సేవలో హీరో శివాజీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ నటుడు శివాజీ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల సినీ కథానాయకుడు శివాజీ మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో రాజకీయాలు మాట్లాడనని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో శ్రీ వేంకటేశ్వరుడు ఉగ్ర రూపంలో ఉన్నాడని, ఇప్పుడు శాంత రూపంలో కళకళలాడుతున్నాడని అన్నారు. అమరావతి, పోలవరం ఈ రెండు స్వామి వారి లక్ష్యాలన్నారు. వీటిని తుంగలో తొక్కిన వారికి ఎలాంటి పాఠాలు నేర్పించారో మీ అందరికి తెలుసని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో వెళ్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగం మొదలైందని పేర్కొన్నారు.



# దాడులకు దిగకండి-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణతో కూడుకున్న పార్టీ అని, దాడులకు దిగే సంస్కృతి కాదనిగంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వివిఎం థామస్ అన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో వైసీపీ సానుభూతిపరులపై దాడులకు దిగవద్దని హితవు పలికారు. కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని కార్యకర్తలను కోరారు. ప్రజా పాలన అందించాలన్న ఉద్దేశంతో ముందుకు వెళ్లాలి తప్ప దాడులు చేయడం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. ఎవరు దాడులకు పాల్పడకుండా క్రమశిక్షణతో మెలగాలని కోరారు. అభివృద్ధికి నోచుకోని జీడి నెల్లూరును అభివృద్ధి పథంలో నడిపించడానికి తనను ప్రజలు గెలిపించారని, జీడి నెల్లూరు ను పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దుతానని అన్నారు.



# నాదెండ్ల మనోహర్‌కు పలువురు శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రికి ఎన్నికల్లో తెనాలి నుంచి పోటీ చేసి జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన నాదెండ్ల మనోహర్‌కు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్‌రాయల్ శభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌ను ఆయన కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శ్రీవారు ప్రసాదాలుతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, జనసేన నాయకులు సాయిదేవ్ యాదవ్, రాజేంద్ర శుభాకాంక్షలు తెలిపారు.





కేంద్రం మంత్రి గడ్కరితో బీజేపీ నేత కోల ఆనంద్

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఘనంగా సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రటరీ శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో శ్రీకాళహస్తి బిజెపి నేత కోల ఆనంద్‌కుమార్ ఆయన నివాసంలో మర్యాద పూర్వాకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వరా స్వామి దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థప్రసాదాలుతో పాటు పుష్పాల బుకేతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర పరిస్థితులను గురించి కోలా ఆనంద్‌తో సమాలోచన చేశారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలలో చురుగ్గా ఉన్నందున పార్టీ అధినాయకత్వం ఆశీస్సులు ఉంటాయని నితిన్ గడ్కరీ పూర్తిగా భరోసా ఇచ్చారు. అందుకు కోలా ఆనంద్ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్వీయూలో అక్రమాలపై విచారణ చేపట్టాలి

### - అక్రమాలకు పాల్పడినవిసీ శ్రీకాంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
### - తెలుగు యువతల నేతల డిమాండ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం లో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన అక్రమ నియామకాలు, పదోన్నతులు, నిధుల దుర్వినియోగం పై న్యాయ విచారణ చేపట్టాలని, ఈ అవినీతి అక్రమాల కారకులైన విసి కాంత్ రెడ్డి పై లోతుగా విచారణ చేపట్టాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధికార ప్రతినిధి శేషాద్రి నాయుడు, రామ్మోహన్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యకు కేంద్రంగా ఉన్న ఎస్వీయూ గత ఐదేళ్లలో వైసీపీ కార్యాలయాలుగా మారిపోయాయని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కేటాయించే నిధులను తమ సొంత ఖాతాల్లోకి మలుచుకుని ఇస్తా రాజ్యాంగ వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నిటికీ కారకులైన అక్రమాలకు అంతగా నిలిచి ఉన్నత విద్యా మండలిలో పనిచేసిన హేమచంద్ర రెడ్డి చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు. ఎస్వీయూ పరిధిలో పదోన్నతుల విషయంలో నిబంధనలను పక్కనపెట్టి తమ స్వీయ అర్జనే లక్ష్యంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి వ్యవహరించారన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు అడ్మిషన్ కోసం ఇచ్చే గ్రేడింగ్లలో భారీ అవకతవకలు జరిగాయని, గుర్తింపు ఇవ్వడానికి భారీగా లావాదేవీలు జరిపారన్నారు. ఎన్నికల నీయమావళి అమలులోకి వచ్చిన తర్వాత కూడా నిబంధనలకు విరుద్ధంగా ఎన్ఎంఆర్ పోస్టులను భర్తీ చేయడం, అవసరం లేకున్నా కోఆపరేటివ్ స్టోర్లో ఉద్యోగాల నియామకం ఇలా అనేక వ్యవహారాలను నడిపిన శ్రీకాంత్ రెడ్డిపై న్యాయ విచారణ జరిపితే పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయన్నారు. అనంతరం తెలుగు యువత విద్యార్థి సంఘం నాయకులతో కలసి బీసీ చాంబర్ కి వెళ్లి వెంటనే ఛాంబర్ నుంచి బయటికి వెళ్లాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కొద్దిసేపు విసి తో వాగ్వాదం జరిగింది. తరువాత విసీ శ్రీకాంత్ రెడ్డిని బయటకు పంపి చాంబర్కు తాళాలు ఆయనను అక్కడి నుంచి పంపివేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగు యువత అశోక్, రమేష్, చందు చౌదరి, హరి పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోదీకే సాధ్యం

### - బీజేపీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోదీ



చిత్తూరులో సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ముగ్దులై దేశ ప్రజలంతా ఏకమై మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానిగా గెలిపించడం జరిగిందని, బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు తెలిపారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి పార్టీ కన్వీనర్ గా ప్రధాని నరేంద్ర మోడీ నియమితులైన సందర్భంగా, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఎన్నో విధాలుగా, బిజెపి కూటమి పార్టీపై ప్రతిపక్ష నేతలు బురదజల్లే ప్రయత్నం చేసిన ప్రజలు నరేంద్ర మోడీకి మూడోసారి పట్టం కట్టారన్నారు. దేశ ప్రగతి కోసం ఎవరు నిజంగా పాటు పడ్డారో ప్రజలకే తెలుసునన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, చిన్నాభిన్నంగా విచ్ఛిన్నమైన ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును అభివృద్ధి కోసం మరోసారి కూటమి పార్టీ అంతా ఏకమై పాటుపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, వెంకటేశ్వర చౌదరి ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## విజయ్ శ్రీకి అభినందనలు : వేలూరు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** సూళ్లూరుపేట నియోజక వర్గం నుండి తెలుగుదేశం పార్టీ బిజెపి, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా 29511 ఓట్లతో గెలుపొందిన సూ ళ్లూరు పేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ్ శ్రీని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయుడుపేటలోని వారి నివాసం నందు మర్యా దపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరరం మాజీ ఎంఎంసి వైస్ చైర్మన్ శిరసనంభేటీ విజయ్ భాస్కర్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి పాల్గొన్నారు.

## నా భర్త పులివర్తి నాని గెలుపు బాధ్యత పెంచింది

### - ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి వెల్లడి



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** ఎవరు ఊహించని మెజార్టీతో నా భర్త పులివర్తి నాని గెలుపొందడం జరిగిందని, ఆ గెలుపు మరింత బాధ్యతను పెంచిందని చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామం నారావారిపల్లెలోని నాగాలమ్మకు, భీమవరం నుంచి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లికి గ్రామ పొంగళ్ళు, ఏ.రంగంపేటలో దొడ్డి గంగమ్మ వారికి స్థానిక మహిళలతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. ఏ.రంగంపేటలో దొడ్డి గంగమ్మ తల్లికి 501 కొబ్బరికాయలు కొట్టారు. రామాలయంలో శ్రీరాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పులివర్తి సుధారెడ్డి మీడియాతో మాట్లాడారు. గెలుపు కోసం మొక్కని దేవుళ్ళు లేరు. చంద్రగిరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకుంటున్నాము. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నియోజకవర్గ ప్రజలు ఊరికి మంచి జరగాలని భావించి, వ్యయప్రయాసలతో వచ్చి పులివర్తి నానిపై నమ్మకంతో ఓటు వేశారు. రాబోవు కాలంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గౌరవాన్ని కాపాడుకుంటాం. ఓటు కోసం ప్రజల్లో తిరిగిన విధంగా ప్రమాణ స్వీకారం తర్వాత కూడా అలాగే పర్యటిస్తాం. ఎమ్మెల్యే భార్యగా, టీడీపీ నేతగా కాకుండా మహిళగా మహిళలందరికి తోడుగా ఉంటాను. పార్టీలకు అతీతంగా మహిళలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా నాని కంటే ముందుంటానని పులివర్తి సుధారెడ్డి భరోసా ఇచ్చారు.

## జీవో 177 రద్దు చేయాలి

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్.** గూడూరు పట్టణం పెన్షనర్ భవనంలో యుటిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మద్యంత కౌన్సిల్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవో నెంబర్ 177 రద్దు చేయాలి. పూర్వ స్థితిని అనగా ప్రాథమిక పాఠశాలల వ్యవస్థను కొనసాగించాలని పాఠశాలల విలీనం రద్దు చేయాలని కొత్త ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యదర్శి నవకోటి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్లో ఉన్నటువంటి ఆర్థిక బిల్లులు వెంటనే చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు చదవ గలిగిన బోధనామాధ్యం వారికి నచ్చిన విధంగా ఎంచుకునే సౌలభ్యం కల్పించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యల రెడ్డి మాట్లాడుతూ దాదాపు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న విద్యారంగం పైన ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరడం జరిగింది మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుల యొక్క పెండింగ్ మెడికల్ బిల్లులు, ఉపాధ్యాయ సంక్షేమం వైపు కూడా కాస్త దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హాజరైన తిరుపతి జిల్లాల 36 మండల శాఖల కార్యకర్తలు రాబోయే నూతన విద్యా సంవత్సరానికి కావలసిన సన్నద్ధతపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యూటీఎఫ్ నాయకులు సుధీర్ సింగ్, మోహన్ , తదితరులు పాల్గొన్నారు.



## పార్టీల కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించాలి




**గూడూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల ఫలితాల అనంతరం అల్లర్లు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి సూర్య నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో అందరూ సంయ మనం పాటించాలని కోరారు. అనవస రంగా ఆవేశాలు, బావోద్వేగాలతో హింస చెలరేగే విధంగా ప్రవర్తించరాదన్నారు. తమను ఎవరో అణచి వేసారనే భావనతో, ఇప్పుడు ప్రతీకార చర్యలకు పాల్పడవద్దన్నారు. శాంతియుత వాతావరణానికి భంగం కలగనీయొద్దని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుదన్నారు. రౌడీయిజం, దౌర్జన్యం వంటివి ఎవరు చేసినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రశాంతంగా ఉండే ఈ ప్రాంతంలో తమ చర్యల ద్వారా అనవసరమైన అలజడి సృష్టించినట్లయితే, అటువంటి వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటిలాగే జిల్లా ప్రజలు అందరూ పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు.

## ఘనంగా శుక్రవారం పూజ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం లోని చవటకుంట మహాభారతం ఆలయం లోని శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల సన్నిధిలో శుక్రవారం పూజ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు దేవతా మూర్తులకు అభిషేక, పూజ, కైంకర్యాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఆర్ఎం కళాశాల విద్యార్థినికి నీట్ మెడికో ర్యాంక్

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఐఆర్ఎం కళాశాలలో 2023 వ సంవత్సరం బైపిసి చదివిన విద్యార్థిని కె.ఎస్. జీవనకు 2024 మే 5వ తేదిన జరిగిన నీట్ పరీక్షలలో 720 మార్కులకుగాను 583 మార్కు లు సాధించి మెడికల్ సీటు సంపాదించిందని గలిగిందని కళాశాల చైర్మన్ బి.ఎం దయా నిధి తెలిపారు. ఈ సందర్భం గా జీవనాను కళాశాల చైర్మన్ బి.ఎం దయానిధి ప్రశంసిం



చారు. తదానంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గుడిపల్లిలో నివసిస్తున్న సోమయ్య పుష్పమ్మ కుమార్తె మా కళాశాలలో చదవడం మా ఉపాధ్యా యుల అందించిన సూచనలు సలహాలతో ఇంటర్మీ డియట్ కూడా 1000 మార్కులు గాను 985 మార్కులు సాధించి నందుకు అభినం దించారు. ఈ సందర్భంగా జీవనాను చైర్మన్ బిఎం దయానిధి శాలువాతో సత్కరించి జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల సీఈవో డాక్టర్ వై.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి కుప్పంలో మొట్ట మొదటిసారిగా ఐ.ఆర్.ఎం కళాశాలలో ఐఐటి నీట్ ప్రోగ్రాంను నెల్లూరు, తిరుపతి, వైజాగ్, బెంగళూరు నుంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులను పిలిపించి నాణ్యమైన విద్యను విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి జీవనాను, ఉపాధ్యాయులను అభినందించారు

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని గమళ్ల పాలెం ప్రాంతం లో ఉన్న ఓం శ్రీసాయిరాం వృద్ధాశ్ర మంలో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అల వర్చు కోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సతీమణి మహేశ్వరి, హెూమ్ టేకర్ కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు నాయుడుతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

### - జిల్లా ఉపాధ్యక్షుడు గీర్వాణి చంద్రప్రకాష్

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యం లోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని జిల్లా ఉపాధ్యక్షుడు గీర్వాణి చంద్రప్రకాష్ తెలి పారు. శుక్రవారం నగరంలోని స్థానిక జడ్పీ కార్యాలయం ఆవరణలో టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జడ్పీ సీఈవో గ్లోరియను మర్యాదపూర్వకంగా కలిసి గతంలో కాంట్రాక్ట్ పనులు పూర్తి చేసినప్పటికీ గత ప్రభుత్వంలో పెండింగ్ ఉంచిన కాంట్రాక్టు బిల్లులను సత్వరమే విడుదల చేయాలని తెలిపారు. అనంతరం ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో గీర్వాణి చంద్ర ప్రకాష్ మాట్లా డుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రంలో అరాచకంతో పాటు అభివృద్ధి శూన్యం కావడంతో ప్రజలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే పరాభవం కావాలని కూటమి ప్రభుత్వా నికి పట్టం కట్టారన్నారు. ఈనెల 12వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక రాష్ట్రం అన్నిరం గాలలో అభివృద్ధి చెందడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్ ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్నటీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గీర్వాణి చంద్రప్రకాష్

# మాజీ ఎమ్మెల్యే సి. దాస్ 103వ జయంతి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** సత్యవేడు శాసన సభ్యులుగా మూడు పర్యాయాలు గెలుపొంది, మంత్రిగా, రెండు పర్యాయాలు ఎంపీగా సేవలు అందించిన శ్రీ"శే" సి దాస్ 103 జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా వరదయ్యపాలెం బస్ స్టాండ్ ఆవరణలో మీడియా మిత్రులు నాగార్జున, యువరాజ్ ఆటో ముని చంద్ర, చెంగయ్య, పలువురికి పండ్ల మొక్కలు (జామ,ఉసిరి, సీతా ఫలం)అందించడం జరిగింది. వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చైతన్య ద్వారా వైద్యాధికారి ఉదయ్ కుమార్ వైద్య సేవలు కోసం వచ్చిన వారికి బిస్కెట్ లు అందించారు. చిన్న పాండూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు సీనియర్ జర్నలిస్ట్ సమాధి నాగరాజు,సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి సమక్షంలో వైద్యాధికారి లావణ్య చేతులు మీదుగా బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ దాస్ అభిమాని గుత్తి త్యాగరాజు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దాస్ ఎమ్మెల్యే,ఎంపీగా సుమారు 25 సంవత్సరాల రాజకీయ ప్రజా ప్రతినిధిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాలకు సైతం రోడ్డు మార్గాలు ఏర్పాటు చేశారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.



## ఎస్సీ, ఎస్టీలను విస్మరించడమే వైకాపా ఓటమికి కారణం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీలను విస్మరించడం తోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పతనమయ్యాడని సమతా సైనిక్ దళ్ నాయకులు విమర్శించారు. వైకాపా పతనం కావడంతో హర్షాన్ని వ్యక్తం చేస్తూ సమతా సైనిక్ దళ్ నాయకులు శుక్రవారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేక్ కట్ చేసి హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ ఉపాధ్యక్షుడు ఆమూరు సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సంక్షేమాన్ని జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విస్మరించారన్నారు. ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో దాడులు దౌర్జన్యాలు జరిగాయన్నారు. ఈ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీలందరూ తగిన గుణపాఠం చెప్పారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో సమత సైనిక్ దళ్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న భాస్కర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సమతా సైనిక్ దళ్ నాయకులు



## ఎస్వీవీ నాయుడు ఆశీస్సులు తీసుకున్న సత్రవాడ ప్రవీణ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు సత్రవాడ ముని రామయ్య తనయుడు, యూత్ ఐకాన్ సత్రవాడ ప్రవీణ్ జన్మదినం సందర్భంగా ఆయన శుక్రవారం మాజీ శాసన సభ్యులు ఎస్సీవీ నాయుడు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సీవీ నాయుడు తనయులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎస్సీవీ దిలీప్ నాయుడు, ఎస్సీవీ కిరణ్ నాయుడు, హరి నాయుడు, వినయ్, భాస్కర్ నాయుడు, నారాయణ యాదవ్, ధనంజయులు నాయుడు, ప్రభాకర్ నాయుడు, సుదర్శన్ నాయుడు, మునిశేఖర్ గౌడ్, చందు, గణేష్, లీలామోహన్, మాజీ సర్పంచ్ ధనుంజయ నాయుడు, ప్రకాష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, సురేష్ నాయుడు, ఢిల్లీ ప్రతాప్, రాజా నాయుడు, మోహన్ నాయుడు, చందు, బాబు, ముత్తు రెడ్డి, ఈశ్వర కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని శిరసనబేడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఇటీవల వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి ఎన్.డి. ఏ కూటమి అభ్యర్థి గా డా. నెలవల విజయ శ్రీ వైసీపీ అభ్యర్థి మీద 29115 ఓట్లతో అధ్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మండలంలోని శిరసనబేడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే భర్త పార్థసారథి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో టపాకాయలు కాల్చి కేక్ కట్ చేసి ఒకరికి కొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గుంటపూడి పెంచలయ్య, నాయకులు వంశీ రెడ్డి పాల్గొన్నారు.



## డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్‌కు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఎప్పటికప్పుడు కొత్త కొత్త షోలతో సీరియల్స్ తో రెట్టింపు వినోదాన్నించే జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్ కు ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి సీతక్క హాజరుకానున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని ఒక హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఇప్పటివరకు జీ తెలుగు డ్రామా జూనియర్స్ ఆరు సీజన్లు విజయవంతంగా పూర్తి చేసిందని, ఏడవ సీజన్ డ్రామా జూనియర్స్ ఈనెల తొమ్మిదో తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానున్నదన్నారు. అలాగే ఆదివారం సాయంత్రం తొమ్మిది గంటలకు కూడా ప్రసారం అవుతుందని చెప్పారు. భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో కృపను తున్న సరికొత్త సీరియల్ మేఘసందేశం జూన్ 10 నుంచి ప్రారంభమవుతుందని సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు ప్రసారంకానున్నదని పేర్కొన్నారు. డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్‌కు నటి జయప్రద జడ్జిగా వ్యవహరించనున్నారు. అలాగే టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు వేణు, అందాల నటి పూర్ణ కూడా న్యాయమూర్తిగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినట్లు ప్రసాద్ పేర్కొన్నారు.

## రమేష్ యాదవ్ కుటుంబానికి ఆర్థిక సాయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విష్ణు నివాసం శ్రీవరసిద్ధి వినాయక టాక్సీ యూనియన్ అధ్యక్షులు రమేష్ యాదవ్ మృతి చెందారు. ఈ మేరకు శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు బిజీ కృష్ణ యాదవ్, ఆనంద బాబు యాదవ్, యూనియన్ సభ్యులు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బీజీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ యూనియన్ సభ్యులు రమేష్ ను కోల్పోవడం బాధాకరమన్నారు. బతుకుతెరువుకోసం విష్ణు నివాసం వద్ద జీపులు, సుమోలు, నడుపుతూ యూనియన్ స్థాపించి ఎంతోమందికి అండగా నిలిచారన్నారు. ప్రతి యూనియన్ సభ్యు తమ ఆరోగ్యం సంరక్షించుకుంటూ తమ వాహనాలను జాగ్రత్తగా నడిపి తమ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ప్రయాణికులు యాత్రికులు పట్ల అంకితభావంతో ఉంటూ వాహనాలను నడుపుకోవాలని సూచించారు. ఇలాంటి సంఘటన చాలా బాధాకరమని, కుటుంబంలో ఒక పెద్ద దిక్కును కోల్పోవడం ఆ కుటుంబానికి తేరిని లోటని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి ఆరోగ్యని సంరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మునికృష్ణ రెడ్డి, ట్రెజరర్ ప్రకాష్ బాబు, యూనియన్ సభ్యులు జూపల్లి శివ, రామ్ మోహన్ రెడ్డి, చిన్న పాల్గొన్నారు.



## ఆరణి శివకుమార్ దంపతులకు శుభాకాంక్షలు



ఆరణి శివకుమార్ దంపతులను సత్కరిస్తున్న సుబ్బరామయ్య

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడు ఆరణి శివకుమార్ దంపతులకు టిడిపి రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆరణి నివాసంలో శివకుమార్ దంపతులను ఘనంగా సత్కరించి స్వీట్స్ అందజేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో టిడిపి నాయకులు వెంకట్ ఉన్నారు.

## పెద్దపంజాణి ఎస్ఐ విఆర్‌కు బదిలీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల ఎస్ఐ శ్రీనివాసులు విఆర్‌కు బదిలీ అయ్యారు. మండలంలో ఏకపక్ష ధోరణిగా వ్యవహరించడం, ఇతర కారణాల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆయనపై వదిలే నిర్ణయం తీసుకున్నారు. మండలంలోరి వీరప్పల్లె గ్రామ సచివాలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకాలు ధ్వంసం చేయగా ఎటువంటి విచారణ లేకుండా, స్థానిక వైసీపీ నాయకుడి ఫిర్యాదు మేరకు టీడీపీకి చెందిన యువకులపై ఎటువంటి విచారణా లేకుండా అర్ధరాత్రి కేసు నమోదు చేయడంతో ఎస్ఐపై పలు విమర్శలు ఉన్నాయి. దీనిపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసారు. ఈ క్రమంలో పెద్దపంజాణి ఎస్ఐ ను వీఆర్‌కు పంపి, విచారణ చేపట్టారు. ఎన్నికలకు ముందు కూడా మండలంలోని కొందరు టీడీపీ నేతలను ఆయన వైసీపీలోకి వెళ్లేలా ప్రలోభ పెట్టినట్లు ఆరోపణలున్నాయి. గతంలో వి.కోట, బైరెడ్డిపల్లె ల్లో ఆయన పని చేసినప్పుడు ఏకపక్షంగా వ్యవహరించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టారీత్యా నేరం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలలో భాగంగా శుక్రవారం ఏర్పేడు మండలంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ అద్వర్యంలో హొటల్స్, జనరల్ స్టోర్స్, క్లాత్ షాప్స్, బేకరీలు, దాభాలలో వివిధ షాపులలో తనిఖీలు నిర్వహించి, షాప్ యజమానులకు బాల కార్మిక వ్యవస్థ. చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి రంగనాథ్, సహాయ కార్మిక అధికారి, శ్రీకాళహస్తి, శ్రీమన్న నారాయణ, రాజయ్య, సహాయ కార్మిక అధికారులు తిరుపతి కే కల్పన, తిరుపతి శిరీష, ప్రగతి మండల కో ఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మహిళా వర్సిటీ ఫౌండేషన్ వేడుకలు

**- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మహిళా యూనివర్సిటీ అధికారులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాల యం, యూనివర్సిటీ ఫౌండేషన్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను, యూనివర్సిటీ ఫౌండేషన్ వేడుకలు నిర్వహించలేకపోయామని, ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో యూనివర్సిటీ ఫౌండేషన్ వేడుకలు, ఎన్టీఆర్ జయంతి నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా విశ్వవిద్యాలయం స్థాపించిన ఎన్టీఆర్ విగ్రహానికి యూనివర్సిటీ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. మహిళల అభివృద్ధికి అభ్యున్నతికి ఆనాటిలోనే ప్రత్యేకించి మహిళల కోసం ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం నందమూరి తారక రామారావు మహోన్నత వ్యక్తిత్వంఅన్నారు. యూనివర్సిటీ ద్వారా ఎంతోమంది విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాలలో వివిధ రంగాలలో స్థిరపడ్డారన్నారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, టీచింగ్ స్టాఫ్, గత అధికారులు కృషితో ఈ ప్రగతి సాధించామని తెలిపారు. వివిధ దేశాలలోని సంస్థలతో అంతర్జాతీయ అవగాహన ఒప్పందాన్ని ఏర్పరచుకోవటంతో విద్యార్థినిలకు ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ లభిస్తోందన్నారు. అలాగే యూనివర్సిటీ ఇన్చార్జి రిజిస్టర్ గీత వాణి పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందాలని, దానికోసం అందరూ సమిష్టిగా కృషి చేసి నాక్ ఏ ప్లస్ ప్లస్ సాధించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల సంబరాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడంతో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని కానున్నారు. ఈ నేపథ్యంలో నేడు ఎన్డీఏ ఎంపీలు ముఖ్య నేతల ఆధ్వర్యంలో నరేంద్ర మోదిని ప్రధాని మంత్రిగా ఎన్నుకున్నారు, ఈనెల 8న నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నా సందర్భంగా శ్రీకాళహస్తి బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. భారీగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ నేడు ఎన్డీఏ ఎంపీలు ముఖ్య నేతల ఆధ్వర్యంలో నరేంద్ర మోదిని ప్రధాని మంత్రిగా ఏను కొండ నేపథ్యంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి బిజెపి కార్యాలయంలో సంబరాలు నిర్వహించుకున్నామన్నారు, నరేంద్ర మోడీ అందజేస్తున్న సేవలు ప్రతి గ్రామంలో వ్యక్తులకు తెలియజేసే విధంగా చేపట్టిన భారత్ యాత్ర సత్ఫలితమే నేడు బిజెపి అధికారంలో రావడానికి శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో తాము కృషి చేశామని నేడు నరేంద్ర మోడీ గెలుపులో తాము పాలుపంచుకోవడం సంతోష తగ్గ విషయం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. మరోమారు నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశాన్ని ప్రపంచ దేశాల్లో మరింత గుర్తింపు తీసుకుని ఇచ్చే విధంగా భారతదేశాన్ని అభివృద్ధి చేస్తారని తెలియజేశారు.

# ప్రజలు అప్రమత్తతో సమన్వయం పాటించండి

**- శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల లెక్కింపు అనంతర పరిణామాలలో రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో వర్గాల మధ్య విభేదాలు, హింసాత్మక ఘటనలు జరిగిన విషయం సామాజిక మాధ్యమాలలోనూ, ఎలక్ట్రానిక్ మీడియాలో, పత్రికలలోనూ అందరూ చూసే ఉంటారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణ శ్రీకాళహస్తి మండలం, బిఎన్ కండ్రిగ. తొట్టంబేడు మండలాల పరిధిలో ఉన్నటు వంటి ప్రజలందరికీ విజ్ఞప్తి. అందరూ సంయమనం పాటించాలని శ్రీకాళహస్తి డిఎస్పి ఉమా మహేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలి పారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనవసర ఆవేశాలు, ఉద్వేగాలతో హింస చెలరేగే విధంగా ప్రవర్తించకండి. గతంలో తమను ఎవరో అణచి వేసారనే భావనతో, ఇప్పుడు ప్రతీకార చర్యలకు పాల్పడవద్దు. ఎక్కడివారినో, వేరే ప్రాంతం వారినో చూసి మన ప్రాంతంలో లేని కొత్త కల్చర్ను, కొత్త పోకడలనుతెచ్చి అనవసరంగా వర్గాలను మధ్య చిచ్చు రేగే విధంగా చేయకండి. శాంతియుత వాతావరణానికి భంగం కలగనీయొద్దు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయి. చట్టపరిధిలో ఉన్న పరిష్కార మార్గాలను అనుసరించాలి. కోపతాపాలకు పోయి హింసా ప్రవృత్తికి పాల్పడవద్దు. చట్ట పరిధిలో అందరూ సమానమే అన్న విషయాన్ని గుర్తుంచుకోండి. రౌడీయిజం, దౌర్జన్యం వంటివి ఎవరు చేసినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రశాంతంగా ఉండే ఈ ప్రాంతంలో తమ మాటల ద్వారా చర్యల ద్వారా అనవసరమైన అలజడి సృష్టించినట్లయితే అటువంటి వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటిలాగే అందరూ సహకరించాల్సిందిగా కోరారు.

## చంద్రబాబు చక్రం తిప్పుతారాని ముందుగానే చెప్పిన ఏకైక జ్యోతిష్కుడు సుబ్రమణ్యం స్వామి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఏపీలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చక్రం తిప్పుతారని 120 నుంచి 130 వరకు అసెంబ్లీ స్థానాలు దానికి సమానమైన ఎంపీ స్థానాలు వస్తాయని చెప్పిన ఏకైక వ్యక్తి ఆర్ ఆర్ జ్యోతిష్యాలయం సుబ్రహ్మణ్యం స్వామి తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం సుబ్రహ్మణ్యం స్వామి మీడియాతో మాట్లాడారు. ఏపీలో చంద్రబాబు నాయుడు బలమైన వ్యక్తిగా మెలిగి కేంద్రంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటాడని చెప్పడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసి జైల్లోనే చంపే ప్రయత్నం చేయడం జరుగుతుందని, కానీ ఆ విషయాన్ని ముందుగా పసిగట్టి తిప్పి కొడతారని చెప్పానన్నారు. జగన్ కు టైం బాగాలేదని 12 కంటే ఎక్కువ అసెంబ్లీ స్థానాలు రావని చెప్పి న విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు ఎక్కడైతే శంకుస్థాపన చేశాడో అదే స్థానంలో రాజధాని (అమరావతి) సీఎంగా చంద్రబాబు ప్రమాణం చేయడం జరుగుతుందని మొదట చెప్పానని అన్నారు. టిడిపి తో పాటు జనసేన కు 16 అసెంబ్లీ స్థానాలు, బిజెపికి ఏడు ఎనిమిది స్థానాలు వస్తాయని చెప్పానని, ఆ విషయాన్ని ఆర్‌ఆర్ ఆస్ట్రాలజీ వెబ్సైట్లో ఉంచామని ఈ విషయాన్ని ఇంటర్వ్యూల ద్వారా రెండు మూడు పర్యాయాలు చెప్పిన విషయాలను సుబ్రహ్మణ్యం స్వామి గుర్తు చేశారు.

# కూటమి గెలుపు.. ఏపీ ప్రగతికి మలుపు

**చంద్రబాబు తోనే నవ్యాంధ్ర సాధ్యం**

**చిత్తూరు పార్లమెంట్ అభివృద్ధికి బాటలు వేస్తా**

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

ఎన్డీఏ కూటమి గెలుపు ఆంధ్ర ప్రదేశ్‌కు మలుపని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీలో జరి గిన పార్లమెంటరీ సమావేశ అనం తరం టీడీపీఅధినేత, ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు టీడీపీ పార్లమెంట్ సభ్యులతో కలిసి దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. అనంత రం ఆయన మాట్లాడుతూ చంద్ర బాబు దార్శనికత ఆంధ్రప్రదేశ్‌కు అవసరమన్నారు. ఇది గుర్తించిన ఏపీ ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్ర బాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరమైన గుర్తించి, ఆయనకు అధికార పీఠాన్ని కట్టబెట్టారని తెలిపారు.

టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ పురోభివృద్ధి వైపు పయనించనుందని ఆయన తెలియజేశారు. ప్రజా సేవకులుగా ప్రజల ఆశయాలు కనుగుణంగా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పని చేయనున్నారని పేర్కొన్నారు. వీరి నేతృత్వంలో నవ్యాంధ్ర అభివృద్ధి వైపు అడుగులు వేయనుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. తాను కూడా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ చిత్తూరు పార్లమెంటు ప్రగతికి బాటలు వేస్తానని వెల్లడించారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ప్రసాదరావు అన్నారు.



## కాళీ దేవి అమ్మవారి పూజలో రమణ ప్రసాద్



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**

రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్టపై ఉన్న శ్రీ శక్తి పీఠాన్ని శుక్రవారం ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ మరకత శక్తి కాళీదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ముడుపులు కట్టారు. ఆలయ అధికారులచే విశిష్టత దేవి దేవత మహిమలను తెలుసుకున్నారు. అనంతరం కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి, శ్రీశక్తి పీఠాధీశ్వరి మంత్రి మహేశ్వరి రమ్యానంద భారతి స్వామి మహాస్వాములు వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన రమణ ప్రసాద్‌కు ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తిపీఠం ఆలయ అధికారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జనం కోసమే సూర్య**

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| | |
|---|---|
| **కె.సురేష్‌బాబు** (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | **ఎన్.లక్ష్మినారాయణ** (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |

## శ్రీవారి అభిషేక సేవలో బాలీవుడ్ సినీ నిర్మాత ఏక్తాకపూర్

**తిరుమల, మేజర్‌న్యూస్:**

బాలీవుడ్ సినీ నిర్మాత ఏక్తా కపూర్ తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం వేకువజాము అభిషేక సేవలో పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



## వైభవంగా వేణుగోపాల స్వామికి పుష్ప యాగం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా పుష్పయాగం పురస్కరించుకుని స్వామివారికి ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి తోమాల కొలువు పంచాంగ శ్రవణం సర్వ దర్శనం యాగశాల వైద్యగా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామివారికి పాలు పెరుగు తేనె హరిద్రవం సుగంధ ద్రవ్యాలతో తిరుమంజనం నిర్వహించారు నిర్వహించి శుద్ధి రెండవ గంట స్వామి వారికి వేద పండితులు మంత్రాలు చారి నడుమ వైభవంగా మంగళ వాయిద్యాలు మధ్య పుష్పయాగం నిర్వహించారు. పల్లకిపై స్వామివారు తిరువీధి ఉత్సవం నిర్వహించారు భక్తులు కర్పూర హారతిలిచి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అనంతరం బహుమానం సర్వదర్శనం శుద్ధి ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ నాగరత్నం, ఏఈఓ పార్థసారథి, సోమ శేఖర్, కంకణ భట్టాచార్యులు దాశరథి గోపాలచార్యులు, ఆలయ అధికారి సురేష్ బాబు, షరాఫ్ సురేష్ కుమార్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# కూటమి విజయం ప్రశంసనీయం

నరసింహ యాదవ్‌ను అభినందించిన విశ్వబ్రాహ్మణులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలలో బీసీ కులాలు అన్ని ఏకతాటిపై తీసుకొచ్చి ఎన్డీఏ కూటమి విజయానికి నరసింహ యాదవ్ కృషి ప్రశంసనీయమని విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు కొనియాడారు. కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేసిన నరసింహ యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం నగర కార్పెంటర్స్ అసోసియేషన్, విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు రామచంద్ర చారి ఆధ్వర్యంలో భవిష్యత్తును తెలియజేసిన కాలజ్ఞాని చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేజర్ల మనోహర్ చారి మాట్లాడుతూ కాలజ్ఞాన సద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులతో మరెన్నో పదవులు నరసింహ యాదవ్ పొంది ప్రజలకు సేవ చేయాలని కోరారు. తన జీవితం మొత్తం బీసీల అభివృద్ధి వారి విజయానికి కృషి చేసే వ్యక్తి నరసింహ యాదవ్ అని కొనియాడారు. రామచంద్రాచారి మాట్లాడుతూ మాఅసోసియేషన్ ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ ద్వారా ఆర్థికపరంగా, ఏ విధమైన సహకారాలు అందలేదని, కార్పెంటర్స్ కు పెన్షన్ కల్పించాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తామని వారికి అన్న విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, ముఖ్యంగా విశ్వబ్రాహ్మణ సంఘానికి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలంతో పాటు నిధులను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నేతలు రత్నంఆచారి, రాజశేఖర్ ఆచారి, మోహనాచారి, గోవిందాచారి, ధనంజయఆచారి టీ.రమేష్, వెంకటేశ్ ఆచారి, రమేష్ ఆచారి, వెంకటరమణాచారి పాల్గొన్నారు.

# బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయం పట్ల అన్నదానం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి శాసనసభ్యులుగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో 9వ వార్డు ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో బొజ్జల బృందమ్మ చేతులు మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకంలు పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, రాష్ట్ర బిసి నాయకంలు దాశ రథ చారి, క్లస్టర్ కంట రమేష్, చెంచ య్య నాయుడు, మిన్నల రవి గాది పాకుల గోపీ , వెంకటేష్ చౌదరీ, కరీం భాయి , కాలే షా,నయిమ్ ,ఆరిఫ లైటిం గ్ అబ్దుల్లా,ముని, మస్తాన్, బషీర్, మీర్జా. గిరి వార్డు నాయకులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న బొజ్జల బృందమ్మ

# టీడీపి వైసీపీ దాడులు కేసులు నమోదు

పెళ్లకూరు మేజర్ న్యూస్ : టీడీపి, వైసీపీ పరస్పర దాడుల్లో ఇరు వర్గాల పైన కేసు లు నమోదు చేశామని స్థానిక ఎస్సై కె శ్రీకాంత్ అన్నారు.ఎస్సై వివరాలు మేరకు ఎన్నికల్లో టీడీపి గెలిచిన నేపథ్యంలో చిల్లకూరు లో గురువారం రాత్రి టీడీపి వర్గీయులు సంబరాలు జరుపుకున్నారు.ఇటీవల టీడీపి పార్టీలో చేరిన తండ్రి కొడుకులైన విజయసేనా రెడ్డి, రాకేష్ రెడ్డి వర్గీయలు వైసీపీ నాయకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఇంటి ముందు టపాకాయలు కలుస్తుండగా కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి వర్గీయలు అడ్డు చెప్పడంతో గొడవ ప్రారంభమైంది.ఇరు వర్గాలు రాళ్ల దాడి చేసుకోగా పది మందికి పై గాయాపడ్డారు.డిఎస్పీ శ్రీనువాస్ రెడ్డి బలగాలతో చిల్లకూరు చేరుకొని గాయపడ్డ వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. అడిసషనల్ ఎస్పీ జక్కా కుల శేఖర్ ఆదేశాలు మేరకు వైసీపీ నేత కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తో పాటు 9 మందిని పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించామామని వారు తెలిపారు.

# జి ఓ 117 ను వెంటనే రద్దు చేయాలి

- ఎన్డీఏ కూటమికి అభినందనలు
- ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్ , చిట్టిబాబు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** ప్రతిష్టాత్మ కంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయ ఢంకా మోగించిం దని, ఎన్డీఏ కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు ఎం. కిరణ్ కుమార్ కె. చిట్టిబాబు, నేతలు ఎం గిరిబాబు, కే. సమీర్ లు తెలిపారు ఈ మేరకు వారు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వివిధ రకాల జీవోలతో గడిచిన ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, తక్షణం నూతన ప్రభుత్వం117 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయులకు రావలసిన బాకాయిలను వెంటనే చెల్లించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న విద్యాశాధికారి పోస్టులను భర్తీ చేయాలని కోరారు. 2008, 1998 డీఎస్సీ ల ద్వారా నియామకం పొందిన ఎంటీఎస్ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని వారు రానున్న కొత్త ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.





ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

# నాణ్యమైన విద్యతో ఉన్నత స్థాయికి జరగాలి

వ్యవసాయ కళాశాల వార్షికోత్సవ వేడుకలలో పలువురు అధికారులు ఉద్ఘటన




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో నాణ్యమైన వ్యవసాయ విద్యను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కళాశాల వ్యవసాయ వార్షికోత్సవ వేడుకలలో పలువురు అధికారులు ఉద్ఘటించారు. శుక్రవారం శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల 63వ వార్షికోత్సవ వేడుకలు ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ కె.సాంబశివరావు అధ్యక్షతన పశువైద్య కళాశాల ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జీ.కరుణాసాగర్, హైదరాబాద్ కెనరా బ్యాంక్ జోనల్ మేనేజర్, వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి బి.చంద్రశేఖర్, ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ పి.వి. సత్యగోపాల్, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి.రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా గత ఏడాది కాలంగా శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జరిగిన అభివృద్ధి, విద్యార్థులు, అధ్యాపకులు సాధించిన విజయాలను గురించి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర రెడ్డి ప్రగతి నివేదిక సమర్పించారు. డినాఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి.కరుణాసాగర్ మాట్లాడుతూ ఆచార్య రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో విద్యాబోధన చేస్తున్నదన్నారు. నాణ్యమైన వ్యవసాయ విద్యను అందించడంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ బి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసించిన విద్యార్థులకు రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయని, సాయంతో పాటు బ్యాంకింగ్, బీమా రంగంలలో ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని, సివిల్స్, గ్రూప్స్ లక్ష్యంగా విద్యార్థులు ప్రయత్నించాలన్నారు. పూర్వ విద్యార్థులు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నత స్థాయి సేవా రంగాల్లో రాణిస్తూ ఉండడం మనకు స్ఫూర్తిదాయకమన్నారు. శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థిగా ఎంతో గర్వపడుతున్నామని, తన ఉన్నతిలో శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల పాత్ర మరువలేనిదన్నారు. శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అభివృద్ధి కోసం తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ పి.వి. సత్యగోపాల్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉందని, వ్యవసాయ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉద్యోగ ఉపాధి రంగాల్లో రాణిస్తున్నారన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ విద్యార్థులు భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సూచించారు. తిరుపతి ప్రాంతీయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి.రమణ మాట్లాడుతూ రైతుల క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించేందుకు వ్యవసాయ విద్యార్థులు సిద్ధంగా ఉండాలని కోరారు.

**ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు**

శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వార్షికోత్సవ సందర్భంగా కళాశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక, సంగీత నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే ప్రత్యేక సాంస్కృతిక, వ్యాసరచన, క్రీడా పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# పురోహితుల సమస్యలు పరిష్కరిస్తాం : బీజేపీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ వేదికలో పనిచేస్తున్న పురోహితుల సమస్యలను పరిష్కరిస్తామని బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి నివాసంలో తిరుమల కళ్యాణ వేదికలో పనిచేసే పురోహితులు ఆయనను కలసి సత్కరించి వారి సమస్యలను తెలియజేశారు. సుదీర్ఘ కాలంగా బ్రాహ్మణులుగా తిరుమల కళ్యాణ వేదికలో ఎదుర్కొంటున్న కష్టాలను ఎన్డిఏ ప్రభుత్వంలో చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలలో గత 20 సంవత్సరాలుగా పౌరోహిత్యాన్ని వృత్తిగా నమ్ముకొని తరతరాలుగా జీవనం కొనసాగిస్తున్న సుమారు 110 మంది కళ్యాణ వేదిక పురోహితులు చాలీచాలని జీతాలతో ఎదుర్కొంటున్న సమస్యలను నూతన ఎన్డీఏ ప్రభుత్వంలో తిరుపతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పురోహితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి తప్పక చేస్తానన్నారు. తిరుమల కళ్యాణ వేదికలో పనిచేస్తున్న వారిని గత ప్రభుత్వంలోని అధికారులు అధికార పార్టీ నాయకులు బలవంతంగా శ్రీలక్ష్మి శ్రీనివాస మెన్ పవర్ కార్పొరేషన్ లో విలీనం చేసి సీనియారిటీని పక్కనపెట్టి అన్ని శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను వేధించడం జరిగిందని వారందరికీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు.



కళ్యాణ వేదికలో పనిచేస్తున్న అర్చకులు కొన్ని సందర్భాలలో అనారోగ్యం పాలైతే కనీసం టీటీడీ రెఫరల్ ఆసుపత్రులలో కూడా వైద్యం అందించకపోవడం శోచనీయమన్నారు. టిటిడిలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న వారందరికీ సమాన పనికి సమాన వేతనం ఇచ్చేలా త్వరలో నూతనంగా బాధ్యతలు తీసుకోబోతున్న ఈవోకి నేరుగా కలిసి విన్నవిస్తానన్నారు. కళ్యాణ వేదిక పురోహితులకు హెల్త్ కార్డు,గుర్తింపు కార్డు లడ్డు కార్డు అందేలా చూస్తానని శ్రీలక్ష్మి శ్రీనివాస మెన్ పవర్ కార్పొరేషన్ లో చేరకుండా కోర్టుని ఆశ్రయించిన వారికి సీనియార్టీ ప్రకారం జీతాలు పెంచేలా తన వంతు కృషి చేస్తానని నవీన్ హామీ ఇచ్చారు. టిటిడి డిప్యూటేషన్ అధికారులు పురోహితులను ఎన్నోరకాలుగా మనస్తాపానికి గురి చేశారని వారిని భయపెట్టేవారని పురోహితులు ఎవరికీ చెప్పుకోలేక మనోవేదనతో అనారోగ్యం పాలై మెడికల్ కార్డు లేకపోవటతో వలన ఇటీవల వైద్య ఖర్చులు భరించలేక 5,.6 గురు సభ్యులు మరణించి వారి కుటుంబాలు వీధిన పడ్డాయని నవీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో టిడిపి నేత, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి పురోహిత సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పులివర్తి నాని విజయంతో ప్రత్యేక పూజలు

**రామచంద్రపురం మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి పులివర్తి నాని భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా రామచంద్రపురం మండలం రాయల చెరువు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలసి రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి శుక్రవారం గంగమ్మ తల్లికి 501 టెంకాయలను ఆలయ ప్రాంగణంలో కొట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో వైకాపా అరాచక పాలన సాగనంపి పులివర్తి నాని అన్న పాలన కోసం చంద్రగిరి నియోజకవర్గం ప్రజలు తమ ఓట్లు ద్వారా భారీ మెజారిటీ తో గెలిపించారని నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనాలు తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభంజనం సృష్టించిందని ముందుగా విజయం సాధించిన కుటమి ఎమ్మెల్యే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం రాష్ట్ర ప్రజలందరికీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని రాష్ట్రానికి స్వర్ణ యుగం ప్రారంభమైందని రాష్ట్రంలో ప్రశాంతమైన పరిపాలన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలచెరువు పేట గ్రామస్తులు మధవయ్య, ప్రభాకర్ రాయల్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




చికిత్స నిర్వహిస్తున్న వైద్యులు

## వైద్య శిబిరానికి విశేష స్పందన

**పుత్తూరు మేజర్‌న్యూస్:** ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ పుత్తూరు వారిచే పుత్తూరు మండలం,చిన్నబ్బనాయుడుకండ్రిగ, ఈ .రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. ఈ క్యాంపు డాక్టర్ రవి రాజుచే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్యశిభిరంలో 250 రోగులను పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ బాలకృష్ణ, వీఆర్ఓ వెంకటేష్, టెక్నీషియన్ కృష్ణ ,ఆపిల్ డెంటల్ కేర్ హాస్పిటల్, డాక్టర్ ప్రియాంక, పిఆర్ఓ చంద్ర, హియర్ జాబ్, టెక్నీషియన్ గణేష్ పాల్గొని వచ్చిన రోగులను పరీక్షలు చేసి క్యాంపు నిర్వహించినారు కంటి ఆపరేషన్ కోసం 35 మందిని సెలెక్ట్ చేశారు. వారికి ఆసుపత్రి తరఫున ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఆపరేషన్ చేసి వారిని స్వస్థలానికి చేరుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, కోనేటి రవిరాజు, అధ్యక్షులు బి.బాబు నాయుడు, కార్యదర్శి హెచ్. రామ్మోహన్ వర్మ కోశాధికారి ఈ. లోకనాథ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ,ఈ.రమేష్ నాయుడు జాయింట్ సెక్రటరీ రమేష్ రాజు ,ఎలెక్టిస్టిక్గవర్నర్ ,ఆర్ .మాధవ నాయుడు, వాకర్ అసోసియేషన్, పుత్తూరు కార్యదర్శి ,ఎస్ .మునికృష్ణ పాల్గొన్నారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్, ఆపిల్ ఇంటర్నేషనల్ డెంటల్ కేర్ హాస్పిటల్ ,హియర్ జాప్ హాస్పెటల్, తిరుపతి డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## సోషియల్ మీడియాలో
## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు నిషేధం...

- క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ... గంజాయిపై పోరాటం చేసింది టిడిపి...
- తెలుగుదేశం మహిళా నాయకురాలు ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి.

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** సోషియల్ మీడియాలో రెచ్చగొట్టి హింసాత్మక ఘటనలకు పాల్పడే విధంగా ప్రేరేపించే పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైసీపీ నాయకుడు మస్తాన్ తెలుగుదేశం పైన తన పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషియల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోను చూసి సుధా రెడ్డి శుక్రవారం చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఇన్చార్జ్ డిఎస్పి రవికుమార్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ గంజాయిని పెంచి పోషించే తత్వం తెలుగుదేశం పార్టీది కాదని, వీధిలో గొడవల్ని పార్టీపై రుద్దడం మంచి పద్ధతి కాదన్నరు. దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు వంటి ఘటనలకు పాల్పడడం తెలుగుదేశం పార్టీ లక్షణం కాదు పులివర్తి సుధా రెడ్డి ఉద్ఘటన. హుందా రాజకీయాలు, గౌరవమర్యాదలు, క్రమశిక్షణకు మారుపేరు పార్టీ తెలుగుదేశం గుర్తు చేసిన సుధా రెడ్డి . గత 6 ఏళ్లుగా ఏ ఒక్కరి పైన దాడి చేసిన ఘటనలు ఉంటే నిరూపించాలని ఆమె సవాల్ విసిరారు. చంద్రగిరి చరిత్ర చూస్తే హింసాత్మక ఘటనలకు ఎవరు పాల్పడ్డారో అర్థమవుతుంది. సంబంధం లేని అంశాలను పార్టీకి అంటగట్టాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీకి నష్టం కలిగే విధంగా సోషియల్ మీడియాలో ఎలాంటి పోస్ట్ లు పెట్టినా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. పార్టీకి ముందున్న లక్ష్యం అభివృద్ధి మాత్రమేనని ఉద్భోధన. సుధా రెడ్డి ఫిర్యాదుతో పోలీసులు వైసిపి నాయకుడు మస్తాన్ ను పిలిపించి విచారించారు. తాను పొరపాటుగా సుధా రెడ్డి పైన లేనిపోని విధంగా అబండాలు వేసి వీడియోలు విడుదల చేశానని, తాను చేసిన పనికి ఆమెను క్షమాపణ కోరుతున్నామన్నారు. తాను ఆవేశంలో ఆలోచించకుండా సుధక్కపైన మాట్లాడినట్లు, ఇందుకు తమను క్షమించాలన్నారు. ఇక మీదట ఇలాంటి తప్పుడు విషయాలకు తాను పాల్పడనని చెప్పారు. అన్యథా భావించక తమను మన్నించాలన్నారు. ఈ మేరకు వీడియోను కూడా మస్తాన్ పంపారు. ఇకమీదట ఇలాంటి విషయాలు చోటు చేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని తమ కార్యకర్తలు ఎలాంటి ఆవేశాలకు లోను కారని సుధా రెడ్డి ప్రకటించారు.

## కూటమితో కలిసిరండి అభివృద్ధి చేద్దాం

- తిరుపతి అభివృద్ధి తమ లక్ష్యం - పిలుపునిచ్చిన కూటమి నేతలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వ హయాంలో నగరపాలక సంస్థలో ఉన్న కార్పొరేటర్లు భూముల కటుంబానికి బానిసలై ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా మేల్కొని కూటమితో కలిసి వస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేద్దామని కూటమి పార్టీలోకి చేరిన నగరపాలక సంస్థ కార్పొరేటర్లు అన్నా అనిత యాదవ్, టిడిపి కార్పోరేటర్ ఆర్సి మునికృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వాస్తవంగా తిరుపతిలో అభివృద్ధి జరిగి ఉంటే కూటమి అభ్యర్థి ఆరని శ్రీనివాసులుకు 62 వేల పైచిలుకు ఓట్లు వచ్చి ఉండేవా అని అన్నారు. అభివృద్ధి జరగలేదు కనుకొనే వైసీపీ అభ్యర్థి ఘోర ఓటమి పాలయ్యారన్నారు. కొంతమంది కార్పొరేటర్లు మాత్రం కోట్లకు పడగలెత్తారని, నాసిరకం పనులు చేసి డబ్బులు దండుకున్నారన్నారు. ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిచిన ఆరని శ్రీనివాసులు అభివృద్ధి చేయడానికి ఎంత దూరమైనా పోరాడుతారన్నారు. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఎన్నికల ప్రచారం ముగిసే రోజున ఒక్క అంకణం కబ్జా చేసి ఉన్న ఓటు వేయొద్దని చెప్పడంతో ప్రజలు ఆ మాటను స్వీకరించి ఆరనికి పట్టం కట్టారని కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్ వ్యాఖ్యానించారు. రెండు ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువచ్చి తిరుపతి నగర చుట్టుపక్కల ఉన్న చెట్లను కొట్టి పచ్చదనాన్ని నగరానికి దూరం చేశారన్నారు. గో గ్రీన్ నినాదంతో రాబోవు రోజుల్లో తిరుపతిలో పచ్చదనం పెంపుకు కృషి చేస్తామన్నారు. ఆరణి శివకుమార్ మాట్లాడుతూ 62 రోజుల కాలం పాటు ఎన్నికల ప్రచారం, పోలింగ్ కోసం కష్టపడిన తమకు తిరుపతి ప్రజలు చరిత్రలో నిలిచిపోయే మెజారిటీని ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి 61 వేల మెజారిటీ వస్తే, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులకు 62 వేల ఓట్ల మెజారిటీ వచ్చిందన్నారు. తిరుపతిలో ప్రధానంగా టిడిఆర్ బాండ్ల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో చాలామందికి అన్యాయం జరిగిందన్నారు. ఇటువంటి లాభా పేక్ష లేకుండా రోడ్లు విస్తరణలో భూమిని కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లను అందిస్తామన్నారు. అలానే కమిషన్ల కోసం టిడిఆర్ బాండ్లను అక్రమ మార్గంలో వినియోగించిన వారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలో డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపి యువతను కాపాడడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పర్సంటేజ్లు ఇవ్వలేదని కొంతమందికి టీడీఆర్ బాండ్లను ఇవ్వలేదని తమకు సమాచారం అందిందన్నారు. స్మార్ట్ సిటీ నిధుల కాలం ముగుస్తున్నందున ఆ నిధులు సెంట్రల్ ఫండ్ కు పోకుండా కాల వ్యవధిని పెంచడానికి ప్రయత్నాలు చేస్తామన్నారు. బయట ఊరివాళ్లు అని ఆరనిపై గో బ్యాక్ బోట్లను చూపి ఎద్దేవా చేశారని, కానీ తిరుపతి ప్రజలు మాత్రం ఆరనిని అక్కున చేర్చుకుని 62 వేల పైచిలుకు ఓట్లను అందించారన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు అన్నా సంధ్యా యాదవ్, సీకే రేవతి, కల్పన యాదవ్, నారాయణ, నాయకులు సికె రవి, యాదవ కృష్ణ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల మాటున జగన్ అరాచకాలు: మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత వరప్రసాద్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల మాటున అరాచకాలు చేసి అక్రమంగా అర్జించారని కూటమి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు ఆరోపించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ తన సొంత సామాజిక వర్గాన్ని మాత్రమే ఆదరిస్తూ మిగిలిన వారిని చిన్న చూపు చూడడం బాదేసిందన్నారు. సిలికా విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సమీప గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని చెప్పినా పట్టించుకోలేదన్నారు. నేరుగా వెళ్లి గ్రామస్తులను అప్రమత్తం చేసే



క్రమంలో విజయసాయిరెడ్డి నీకెందుకు అనే ధోరణిలో తనను దూషించారన్నారు. మూడవ దశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేస్తున్నారని దీంతో రానున్న రోజుల్లో భారతదేశం ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థిగా తనకు తిరుపతి పార్లమెంటు పరిధిలోని ప్రజలు ఆరు లక్షలకు పైగా ఓట్లు వేసి ఆదరించడం సంతోషంగా ఉందన్నారు. మతపరమైన రిజర్వేషన్లు లేవని, సంక్షేమం రాష్ట్ర పరిధిలో ఆయా సామాజిక వర్గాలకు మతపరమైన రిజర్వేషన్లు ఇచ్చి ఉండచ్చు అన్నారు. తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను అభివృద్ధి చేయడానికి కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి కంకణ బద్ధుడినై పనిచేస్తానన్నారు. ఓ మాజీ ఐఏఎస్ అధికారిగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా నిధులు సేకరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. తిరుపతి పార్లమెంటు పరిధిలో అటవీశాఖ చట్టంతో ఇబ్బంది పడుతున్న 100 గ్రామాలను ఆ చట్టాల నుండి విముక్తులను చేస్తూ తగిన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో చంద్రప్ప, నాగవుణి, పొన్నగంటి భాస్కర్, దాసరి వెంకటేశ్వర్లు, వరప్రసాద్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులకు సన్మానం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గాలి భానుప్రకాష్ గెలుపొందడంతో నగరి నియోజకవర్గంలోనిపుత్తూరు పట్టణం టాప్ మెజారిటీ సాధించడం జరిగింది. ఆయన గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తూ పార్టీకి అండదండగా నిలిచినటువంటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ లను పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీశ్రేణులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


భాను విజయానికి సహకరించిన ముఖ్య నాయకులను సన్మానిస్తున్న దృశ్యం


ప్రశంసా పత్రాలు బహుమతులు అందకున్న విద్యార్థులు

## ముగిసిన గ్రంథాలయ వేసవి శిబిరాలు

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** పుత్తూరు లోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం గ్రంథాలయ అధికారి మీనా కుమారి నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరంలో పుస్తక పఠనం, కథలు చెప్పించడం, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, పెయింటింగ్ వంటి పలు అంశాలలో శిక్షణ ఇవ్వడం జరిగిం దన్నారు. ఈ క్యాంపులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించామన్నారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది సుజాత పాల్గొన్నారు.